

## ఒకటవ రంగం

ఓ స్కూల్లో చరిత్ర బోధించే ఉపాధ్యాయుని ఉద్యోగం ఖాళీగా వుంటే, దరఖాస్తు పెట్టిన వాళ్ళని ఇంటర్వ్యూ చెయ్యడానికి సమితి అధ్యక్షుడూ, హెడ్‌మాస్టారూ సంప్రదించుకుంటూ వుంటారు.

పద్మనాభం : హెడ్‌మాస్టారూ, ఈసారయినా కాస్త కట్టుదిట్టమయిన మేష్టర్ని సెలక్టు చెయ్యండి. మన స్కూలు విషయంలో ఊళ్ళో వాళ్ళ విమర్శలు విడిలేక చెవులు చిల్లులు పడిపోతున్నాయి. మొన్న పరీక్షా ఫలితాలు తెలిసేక తలెత్తుగోలేక పోతున్నాను. నూటికి ఇరవైమంది కూడా ప్యాసవ్వకపోతే ఎందుకండీ ఈ వెధవ స్కూలు! మూసెయ్యక!

హె॥ మా : అన్నీ తెలిసిన మీరు కూడా ఇలా అనడం ధర్మమా! ఎక్కడా సీటు దొరక్కపోతే ఆ అల్లరి కుర్రాళ్ళంతా ఈ స్కూల్లో చేరతారు. ఊళ్ళో ఏ అల్లరి జరిగినా వీళ్ళకే కావాలి. ఏదో సాకు చెప్పి 'ఊ' అంటే సమ్మె 'అ' అంటే సమ్మె. పాఠాలు చెప్పనివ్వరు. కిందటిసారి పరీక్షల టైములో కాపీ కొట్టిన వాళ్ళని పట్టుకుంటే ఎంత గందరగోళం చేశారో చూశారా!

ప : అది సరేనండి. 'మీ పిల్లలు పెంకి ఘటాలు. ఇంతకంటె మేం చెయ్యలేం' అంటే వూళ్ళో వాళ్ళూరుకుంటారా! 'అసలు ఈ స్కూల్లో చేరడంవల్లనే పిల్లలు పాడై పోతున్నారు, ఇక్కడ టీచర్లు పాఠాలు చెప్పరు. క్రమశిక్షణ అసలే లేదు' అని వాళ్ళు వాదిస్తున్నారు.

హె : అయ్యా! ఇరవై సంవత్సరాల సర్వీస్ తర్వాత ఈ స్కూల్‌కి హెడ్‌మాస్టర్నయ్యాను. పిల్లల్లో లేని భయభక్తులకి టీచర్లని బాధ్యులు చెయ్యడం మా దురదృష్టం—ఏమయినా, నా ప్రయత్నం నేను చేస్తాను.

ప : చూడండి మేస్టారూ! జీతం ఎక్కువ అడిగినా పర్వాలేదు. కాస్త భయం చెప్పగలిగే మేష్టర్ని చూడాలండి.

హె : చూస్తున్నారుగా, ఉన్న ఆరుగురు టీచర్లలోనూ ఏ ఒక్కడూ సంవత్సరంకంటె ఉండటంలేదు. కొత్త హిస్టరీ మేష్టరు చేరి నాలుగు నెల లవ్వలేదు. పిల్లల అల్లరితో వేగలేక రాజీనామా యిచ్చిపోయాడు.

ప : ఏమయినా మేస్టారూ, ఈ సంస్థని ప్రజల డబ్బుతో ప్రభుత్వం నడుపుతుంది. లోపం మనదైనా పిల్లలదైనా, ప్రజల ఆదరణ పొందకపోయిన తర్వాత దీన్ని నడపడం సమంజసం కాదు. మీరీ విషయం అందరి టీచర్లతోనూ చెప్పండి. నిర్మొహమాటంగా చెబుతున్నాను. ఇది మీఅందరికీ ఆఖరి ఛాన్సు. వ్యక్తిగతంగా మీపైన నాకు ఎంతైనా గౌరవముంది. కానీ ప్రజల ప్రతినిధిగా మిమ్మల్ని విధంగా హెచ్చరించవల్సిన బాధ్యత వుంది.

హె : మా ప్రయత్నలోపం వుండదని మాత్రం హామీ ఇవ్వగలను. పరిస్థితుల ప్రాబల్యానికి తలొగ్గవల్సిన మేమన్ని అవమానాలకీ సిద్ధంగానే వున్నాం! మాకు మరో అవకాశం ఇస్తున్నందుకు కృతజ్ఞుణ్ణి.

ప : దానికేం లెండి. ఈ ఉద్యోగాని కెంతమంది దరఖాస్తులు పెట్టేరు.

హె : ముగ్గురొచ్చేరండి. అందులో ఒకాయన అంధుడు.

ప : ఏమిటీ!

హె : అవునండి! ఆయనకి కళ్ళు లేవు. దరఖాస్తులో ఆ విషయం ఆయన రాయలేదు. అంచేత ఇంటర్వ్యూ కార్డ్ ఆయనకి పంపేం.

ప : ఏడిసినట్టుంది. వెయ్యికళ్ళున్న దేవేంద్రుడే వీళ్ళని అదుపులో పెట్టలేడే - ఇక మీ కుర్రాళ్ళకి గుడ్డి

మిస్టరంటే చెప్పేరా! సరే, మిగిలిన వాళ్ళ నిద్దర్నీ ఒక్కొక్కళ్ళనే పిలవండి.

హె : చిత్తం. (కాలింగ్ బెల్ నొక్కి, నౌకరుతో వలె) జగన్నాథంగార్ని లోపలికి రమ్మను. (క్షణం విరామం) ఇలా రండి. కూర్చోండి. వీరు మా సమితి అధ్యక్షులు పద్మనాభంగారు.

జ : నమస్కారం.

ప : నమస్కారం.

హె : చూడండి జగన్నాథంగారూ, టీచరుగా మీ కెన్నాళ్ళ నుంచి అనుభవం వుంది?

జ : ఎనిమిదేళ్ళుగా వుందండి. ఇప్పటికి ఆరు స్కూళ్ళలో టెంపరరీ వేకెన్సీల్లో పని జేసేను. వివరాలన్నీ దరఖాస్తుఫారంలో రాశాను.

హె : మీరు ఏడు, ఎనిమిది, తొమ్మిది తరగతులకు హిస్టరీ చెప్పాలి. ఎప్పుడైనా మరో సబ్జక్టు తాలూకు టీచరు సెలవు పెడితే ఆ పాఠాలు కూడా మీరు చెప్పవల్సి వుంటుంది.

జ : చిత్తం, చెప్పగలనండి.

ప : మా హెడ్‌మాస్టారు చెప్పడానికి సందేహిస్తున్నట్టున్నారు. ఈ స్కూలు కుర్రాళ్ళు కొంచెం అల్లరి సజ్జు.

జ : అవునటండి. ఊళ్ళో చెప్పుగుంటుంటే విన్నాను.

ప : ఓ! అయితే వీళ్ళని దార్లోకి తీసుకురాగల ధైర్యం వుందన్నమాట!

జ : లేకపోతే వస్తానాండీ! నేను దాఖలు చేసిన సర్టిఫికెట్లొకసారి పరిశీలించండి. ఎంత పెంకి ఘటాల్నయినా లొంగదీయగలను. నేనిదివరకు పనిచేసిన స్కూళ్లలో నేనంటే పిల్లలకి సింహస్వప్నం. 'ఏయ్' అన్నానంటే హడల్. మళ్ళీ కిమ్మన్నాస్తి. నా వుద్దేశ మేమిటంటే – టీచర్లు స్ట్రిక్టుగావుండి, బెత్తుకు వాచ్చిపెడుతూ, అశ్రద్ధ చేయకుండా పాఠాలు చెబుతూ, నిష్పక్షపాతంగా, తప్పు చేసినవాళ్ళనందర్నీ శిక్షిస్తూంటే, విద్యార్థులు వాళ్ళంతకి వాళ్ళే దార్లోకొస్తారండి.

ప : ఏమిటి మేస్టారూ! పిల్లల్ని శిక్షించడ మంటున్నారు! వాళ్ళని కొడతారు కూడానా ఏమిటి!

జ : 'మర్దనం గుణవర్ధనేత్' అవసరమొస్తే కొట్టవల్సిందే! కొట్టకపోయినా కొట్టేటంత హడావిడి చెయ్యాలి.

ప : బెదిరిస్తే బెదిరించొచ్చుగాని, పిల్లల్ని కొట్టేటా...

# పాత్రలు

***

| | | |
|---|---|---|
| హెడ్ మాస్టారు | : | పేరవసరంలేదు |
| పద్మనాభం | : | సమితి అధ్యక్షులు |
| రఘుపతి | } | ఉద్యోగం కోసం |
| జగన్నాధం | } | దరఖాస్తు పెట్టిన |
| బలరామశర్మ | } | వాళ్ళు |
| నీలకంఠం | : | టీచరు |

వీళ్ళుకాకుండా పది పదిహేను మంది పిల్లలతో ఒక క్లాస్‌రూం వాతావరణం సృష్టించుకోవాలి.

వాళ్ళసలే కిష్కింధావాసులు, మిమ్మల్నో రావణాసురుడికింద జమకట్టి, స్కూలుకు లంకా దహనమహోత్సవం జరపగల సమర్థులు. అల్ రైట్! మీరడగ వల్సిన విషయాలేమైనా వున్నాయా?

జ : ఏమీ లేవనుకోండి. ఒక చిన్న విషయం. ఒకవేళ అనివార్యకారణాలవల్ల ఉద్యోగం విడిచిపెట్టి వెళ్ళవలసి వస్తే ఎన్ని నెలలు నోటీసివ్వవల్సి వుంటుందండి?

హె : మూడు నెలలు.

జ : నేనిది వరకు పనిజేసిన ప్రతిస్కూల్లోనూ నెలరోజులకు మించి నోటీసడగలేదండి. అహఁ... ఊరికే విషయం కనుక్కుందామన్న ఉద్దేశ్యంతో అడిగేనండి.. అంతే...

ప : సరే మేస్టారూ! మీ రిక వెళ్ళొచ్చు. మా నిర్ణయం సాయంత్రం వస్తే తెలియజేస్తాం.

హె : బయట బలరామశర్మగారని మరో కేండిడేట్ వున్నారు. ఆయన్ని లోపలికి రమ్మనండి.

జ : చిత్తం, సెలవు.

హె : (క్షణం విరామం అనంతరం) ఇలా కూర్చోండి, చూడండి బలరామశర్మగారూ, మీరు హిస్టరీయేనా మరింకే సబ్జక్టులయినా చెప్పగలరా?

బ : మన దేశ చరిత్రంటే నాకు ప్రత్యేకమయిన అభిమానమండి. నా దరఖాస్తులో మనవి చేసుకున్నాను. తమరు చూశారో లేదో, నేను తెలుగు సాహిత్యంలో కూడా కొంత కృషి చేశాను. ముఖ్యంగా చరిత్రాత్మకమైన

NO WORRY FOR PRINTING

**USE GANGES PRINTING INKS**

For

**FINE & BEST RESULTS**

Factories :

**CALCUTTA, BOMBAY, MADRAS, DELHI.**

***

Stockists :

**Guntur and Krishna Districts For all varieties of papers.**

Contact :

**VENKATA KANAKA DURGA PAPER & STATIONERY MART,**

GANDHINAGAR, VIJAYAWADA - 3.

అంశాలను తీసుకుని కొన్ని కథల్నూ, నాటికలూ, గేయాలు కూడా రాశానండి.

హె : చూశాను. ఆ విషయమే అడుగుదామనుకుంటున్నాను.

బ : పత్రికల్లో నా పేరు మీరు పోల్చుగుని వుండరు. అందులో "బర్మ" అని వుంటుందండి. "బలరామశర్మ" అన్న పేరులో మొదటి అక్షరం చివరి అక్షరం కలిపి "పెన్‌నేమ్" కింద పెట్టుకున్నాను. కొన్ని ఇంగ్లీషు కథలు కూడా అనువదించేనండి.

హె : వెరీగుడ్! అయితే మీరు తెలుగూ, ఇంగ్లీషు కూడా చెప్పగలరన్నమాట.

బ : చిత్తం!

ప : ఆఁ... చూడండి బర్మాగారూ, ఐమీన్, శర్మగారూ -

బ : పర్వాలేదండి. నా వట్ల అ... రెండూ పర్యాయపదాలే.

ప : అది సరే. మీకు తెలుసునో తెలీదో, ఈ స్కూల్లో పరీక్ష ఫలితాలింత వరకూ సంతృప్తికరంగా లేవు. స్కూల్లో కొంద రౌడీ వజ్ఞుతయారయి పిల్లల్నందర్నీ పాడుచేస్తున్నారు.


బ : చిత్తం. ఆ భోగట్టా ... వూళ్ళో తెలిసిందండి. అందుకే ప్రత్యేకమైన కుతూహలంతో ఈ వుద్యోగానికొచ్చేను.

ప : అంటే?

బ : మనవి చేస్తాను. పిల్లలు ఎంత అల్లరి చేసినా, వాళ్ళ మనస్తత్వాల్ని అర్థం చేసుకుని, చాకచాక్యంగా వాళ్ళని మంచి చేసుకుని దారికితెచ్చే నేర్పు ఉపాధ్యాయుడన్న వాడికవసరం. సోమరిపోతున రాజకుమారులకు విద్యాభిక్ష పెట్టడానికి ఎంతో యుక్తియుక్తంగా "పంచతంత్రం" అనే మహాకావ్యం రచించిన విష్ణుశర్మ లోకంలో గురువు అనేవాడికి మార్గదర్శి అయ్యేడు. అయ్యా, అంచేత...

ప : వీళ్ళకి చరిత్ర బోధించడానికి, వీళ్ళ మనస్తత్వాలకి తగ్గట్టు మీరో కావ్యం రాయడానికి అవకాశం, టైమూ లేవు... పరీక్షలు కూడా తరుముకొస్తున్నాయి.

బ : ఆ విషయం నాకొదిలెయ్యండి, నేను చూసుకుంటాను. పిల్లల్ని దార్లో పెట్టే పూచీ నాది.



బి, వి. రమణరావు

ప : సరేఅనుకోండి. మీరు కనీసం రెండుసంవత్సరాలయినా యిక్కడ పనిచేస్తానని ఒప్పందం రాసివ్వాలి.

బ : తమరు అలా అడగడం అధర్మమని అనను. ఎంతయినా పొట్టకూటికోసం ఉద్యోగం చేసుకునేవాళ్ళం చూడండి. కారణాంతరాల వల్ల వెళ్ళిపోవల్సి వస్తే ... అహఁ ... అలా జరుగుతుందని కాదనుకోండి ... ఏమైనా కీడెంచి మేలెంచమంటారు కదా! అంచేత ఈ ఏడు పెద్ద పరీక్షలయ్యేవరకూ వుంటానని రాసిస్తాను. ఈలోగా నా శక్తి సామర్థ్యాలు మీరు పరిశీలించిన వారవుతారు. కాదూ కూడదంటే...

హె : సరే! మీరు వెళ్ళిరండి. మా నిర్ణయం సాయంత్రం చెబుతాం.

ప : (ఒక క్షణం విరామంతర్వాత) ఊఁ ... ఏమిటి మేస్టారూ మీ నిర్ణయం? ఈ ఇద్దరిలోనూ ఎవర్ని సెలక్ట్ చేస్తారు.

హె : మీరే నిర్ణయించండి ... ఈలోగా ఒక్కమనవి. ఆ కళ్ళు లేని ముసలాయన బయట కాసుక్కూర్చుని వుంటారు. లాంఛన ప్రాయంగా రెండు ప్రశ్నలువేసి పంపించేద్దాం. తీరా అంత దూరం నుంచి శ్రమపడి ఆయన వచ్చేడు.

ప : సరే మీరువెళ్ళి తీసుకురండి.

హె : (క్షణం తర్వాత ఆగంతకునితో తిరిగి వొచ్చి) ఇదిగోనండి ... ఇది కుర్చీ ... ఇలా కూర్చోండి. ఇక్కడే మా సమితి అధ్యక్షులు పద్మనాభంగారు కూర్చున్నారు. (పద్మనాభంతో) వీరు రఘుపతిగారని పాతికేళ్ళకి పైగా అనుభవం వుంది. ప్రమాదవశాత్తూ పదేళ్ళక్రితం కళ్ళు పోయాయిటండి. శారదా విద్యాలయంలోనూ అక్కడా పనిచేశారు.

ప : నమస్కారం.

ర : రామార్పణం.

ప : మిమ్మల్ని శ్రమపెట్టి యిక్కడికి రప్పించేం.

ర : ఉద్యోగానికి దరఖాస్తు పెట్టేక రాక తప్పుతుందా!

ప : ఆవిషయమే, మేస్టారూ, మీకేవిధంగా చెప్పాలో అర్థం కావడంలేదు. మీ మనస్సుకి నొప్పి కలిగిస్తే క్షమించండి. ఈ వుద్యోగం మీ వంటివారు చెయ్యలేరు.

ర : మీ నిర్ణయాన్ని ఆక్షేపించే అధికారం నాకు లేదు. పత్రికలో ప్రకటించిన అర్హతలన్నీ ఉన్నాయిగనక, అవకాశం ఉంటుందేమోనని వచ్చేను. ట్రెయినింగయిన టీచరు, కనీసం ఐదుసంవత్సరాల అనుభవం, అవసరమైతే మిగిలిన సబ్జక్టులో పాఠాలు చెప్పగల నేర్పు కావాలన్నారు. అన్నీ నాకున్నాయి.

ప : అయివుండొచ్చు... కాని...

ర : ఓ! నాకు కళ్ళులేవని సందేహిస్తున్నారా! చరిత్ర, పుస్తకం అక్కర్లేకుండా చెప్పగలను. మిగిలిన సబ్జక్టుల్లో కూడా పిల్లలచేత చదివించి వాళ్ళ కర్థమయ్యేలాగ బోధించగలను. అయినా కళ్ళుండి తీరాలని మీ ప్రకటనలో వేయించలేదే!

ప : క్షమించండి. మీరు పెద్దలు. మీతో వాదించడం సమంజసం కాదనుకోండి... కాని..

ర : చూడండి, కళ్ళుండగా పదిహేను సంవత్సరాలు పని చేశాను. కళ్ళుపోయిన తర్వాత పదేళ్ళనుంచి శారదా విద్యానిలయం మొదలైన సంస్థల్లో పనిచేస్తూ వచ్చేను.

హె : శారదా విద్యానిలయంలో పనిచెయ్యడం దారి వేరు. ఇక్కడ దారివేరు. అక్కడ చదువుకునే విద్యార్థులకుండే ప్రవర్తన, క్రమశిక్షణ, భక్తిశ్రద్ధలూ, ఇక్కడి పిల్లలకి లేవు. ఇక్కడి పిల్లలు మీకు తెలియదేమో... చాలా మొండిఘటాలు. అల్లరి పిల్లలకి మా స్కూలు ప్రసిద్ధి.

ర : (మందహాసంతో) హుఁహుఁ... అల్లరిచెయ్యని పిల్లలు ఉండరు. పిల్లలు అల్లరిచెయ్యడం సహజం.

ప : అది సరే మాస్టారూ! వీళ్ళది మామూలు అల్లరికాదు. చదువుతప్ప పూళ్ళో అన్నిగొడవలూ వీళ్ళకే కావాలి. ఏదో వంకపెట్టి సమ్మెచేశాం అనడం, ఊరంతా ధ్వంసం చెయ్యడం. అక్కణ్ణుంచి పోలీసులూ, లాఠీచార్జీలూ, టియర్ గ్యాస్‌లూ, కాల్పులూ! ఈ మధ్య జరిగిన అల్లర్లలో పండంటి పధ్నాల్గేళ్ల మాస్కూలు కుర్రాడు చచ్చిపోయాడు. ఏదో కాలేజీల్లో పెద్ద చదువులు

GRAMS: HOTEL OOTY

PHONES: OFFICE: 2493
P. B. X.
5 LINE 3175

HOTEL OOTY

BOARDING & LODGING

DABA GARDENS
VISAKHAPATNAM




AIR - CONDITIONED ROOMS AND DINING HALL ATTACHED

Open Air Auditorium, Banquet Hall available for Entertainments, Parties, Receptions, Social gatherings, Meetings, Marriages, Film-show, Etc.

చదువుకునే యువతీ యువకు ఏవైనా, చేశారంటే దాని మంచిచెడ్డలూ, బాధ్యత గా తెలిసినవాళ్లనకో వచ్చు. బొత్తిగా విచక్షణాజ్ఞ ం లేని ఇలాంటి చిన్న పిల్లల కింత వుద్రేకం, దౌర్జన్య , ఆవేశం ఎందుకు చెప్పండి. ఇంతకీ అది వ దురదృష్టం. అంచేత ఇలాంటి పిల్లలమధ్య మీరు కుకురాలేరు ... పైగా ఏ అవమానమైనా కలిగితే—

ర : మీ స్కూలును గురించి వాకు అన్ని వివరాలూ తెలుసు. నాకు జీతం బత్తెంతో ిమిత్తంలేదు. ముందు నెల్లాళ్ళు మీ స్కూల్లో పని చెయ్యడాని కనుమ తివ్వండి. తర్వాత మీకిష్టం లే పోతే ...

వ : ఏమీ అనుకోకండి మేస్టారూ. మా సమితి సభ్యులకీ విషయంలో నచ్చచెప్పడం చా కష్టం.

ర : పోనీ పదిహేనురోజులు టైమివ ండి.


ప : నిర్బంధం చెయ్యకండి.

హె : ఆలోచించి మా నిర్ణయాన్ని తెల్ల జేస్తాం మాస్టారూ!

ర : అల్లాగే చెయ్యండి. సెలవు.

ప : (క్షణం నిశ్శబ్దం తర్వాత) ఏం ర్ణయించేరో త్వరగా తేల్చెయ్యండి మాస్టారూ...

హె : కళ్ళు లేకపోయినా ఈ రఘుప గారిలో వున్న ఆత్మ విశ్వాసం మిగిలిన ఆ యిద్దరిలో ా కనబడలేదు. మా నెయ్యడానికి ఎన్నాళ్ళనో టీ వ్వాలీ, బాండ్ మీద రెండు సంవత్సరాల కెందుకు స తకం పెట్టాలీ అన్న యక్షప్రశ్నలు వేసినవాళ్ళే వాళ్ ్వరూ!



ప : ఏమిటి! కొంపదీసి ఈ ముసలాయన్ని వేసుకుందా మనుకుంటున్నారా!

హె : అవును. మీ కభ్యంతరం లేకపోతే ఆయన అడిగిన గడువిచ్చి చూడాలని వుంది.

ప : మీ సరదా తీరడం సంగతెలా వున్నా గుడ్డిమేస్టర్ని సెలక్ట్ చేశానన్న అపఖ్యాతి నాకు రావడం తథ్యం.

హె : ఆయన పట్టుదల వెనుకవున్న మనోబలంతో ఏదో అవ్యక్తమైన, ప్రబలమైన శక్తిద్యోతక మవుతోంది. ఆయన మాటలు విన్నతర్వాత, ఆయనకి ఇక్కడ పని చేసే అవకాశం లేదనడం ధర్మం కాదనుకుంటాను.

ప : ఈ నిర్ణయానికి పూర్తిగా మీరే బాధ్యత వహించవల్సి వుంటుంది.

హె : ఫలితానికెలాగా బాధ్యుణ్ణేగా.

ప : సరే, మీ యిష్టం.

— విరామం —

## రెండవ రంగం

అది ఏడవతరగతి క్లాస్ రూం. కొంత మంది పిల్లలు మాట్లాడుకుంటూవుంటారు. పాటలుపాడేవాడొకడు, ఈలవేసే వాడొకడు, కూతలు కూసేవాడొకడు, ఇంగ్లీషుపాఠంపైకిచదివే వాడొకడు, సినిమా గురించి మాట్లాడే వాడొకడు, పరికిణీలు, జాకెట్ గుడ్డలు, పువ్వులు, అక్కయ్యలూ తమ్ముళ్ళు గురించి ముచ్చటించుకునే ఆడపిల్లలు కొందరూ. ఈవిధంగా క్లాసంతా గొల్లనిగోల చేస్తూ వుండగా సైలెన్స్ సైలెన్స్ అంటూ హెడ్ మాస్టారు ప్రవేశించేటప్పటికి కొద్దిగా సద్దుమణుగుతుంది. మూలమూలల్నుంచి పిల్లలు వూరుకోకుండా "తలకాయి మేస్టారొచ్చేడు" "మనదూర్వాసుడో ధృతరాష్ట్రుణ్ణితీసుకొచ్చేడు" "మన పిచ్చి మాలోకానికో గుడ్డిమాలోకం జోడు." "ఇలాంటి మేస్టరు పనికిరాడని స్ట్రైయిక్ చేద్దాం" అంటూ యిలాగ గుసగుస లాడుతూ వుంటారు. మళ్ళీ హెడ్ మాస్టరు "సైలెన్స్ సైలెన్స్ .. ఇదిగో కుర్చీ... ఇలాకూర్చోండి మాస్టారూ... సైలెన్స్... ఇదిగో చూడండి పిల్లలూ... ఈయన మీ కొత్త హిస్టరీ మాస్టారు. చాలా అనుభవమున్న టీచరు – ఆయనకి కళ్ళు కనబడవని మీ రేమైనా వెర్రి వెర్రి వేషాలేసి అల్లరి చేసేరా...

ర : (రహస్యంగా) ఆఁ... చూడండి, హెడ్మాస్టారూ, వాళ్ళ అల్లరి సంగతి నేను చూసుకుంటాను. అవసర మైతే నేనే మందలిస్తాను, దయుంచి యింక వాళ్ళ నేమీ అనకండి.

హె : (నెమ్మదిగా) సరే! నేను వెడుతున్నా మేస్టారూ,

గంట కొట్టగానే కొండయ్యొచ్చి తర్వాత క్లాసుకు తీసు కెడతాడు... వస్తాను.

హెడ్ మాస్టారు వెళ్ళిపోగానే పిల్లలందరూ మళ్ళీగొడవ మొదలెడతారు. "పుట్టగ్రుడ్డి కాదేమో," "పుస్తకం ఎలా చదువుతాడు," "అటెండెన్స్ ఎలా గ" "ఎవరల్లరి చేస్తున్నారో ఎలా తెలుస్తుంది" అంటూ పిల్లలు గుసగుసలాడటం వినబడుతుంది.

ర : (గొంతు సవరించుకుని, అనునయంగా) దైవ స్వరూపు లయిన బాల బాలికలారా! (పిల్లల్లో నిశ్శబ్దం) ఈయ నకి కళ్ళు లేవుకదా పాఠం ఎలా చెబుతాడు, అటెం డెన్స్ ఎలాతీసుకుంటాడు, పుస్తకం ఎలా చదువుతాడు ? అని మీ అందరికీ ఎన్నెన్నో సందేహాలొస్తున్నాయి, అవునా ? మీ సందేహాలన్నీ తీరుస్తాను. ముందు ఒక్క సారి మనమందరం దైవ ప్రార్థన చేద్దాం. ఏదీ అందరూ అనండి, ఎవ్వనిచే జనించు... (ఎవ్వరూ అనరు) దైవ ప్రార్థన చేసుకుని పాఠం చెప్పడం భారతీయ సంప్ర దాయం. దైవప్రార్థన చేస్తే మనస్సు నిర్మలంగా వుంటుంది. అటుపైన చెప్పిన పాఠాలు బాగా బోధ పడతాయి-ఏదీ చెప్పండి... ఎవ్వని చే జనించు...

పిల్లలు ; (ఒకటి రెండు గొంతులు) ఎవ్వని చే జనించు

ర : జగమెవ్వని లోపలనుండు.

పి : (రెండుమూడు గొంతులు) జగమెవ్వని లోపలనుండు

ర : లీనమై ఎవ్వని యందుడిందు

పి : (నాలుగైదు గొంతులు) లీనమై ఎవ్వని యందు డిందు,

ర : పరమేశ్వరు డెవ్వడు.

పి : (ఏడెనిమిది గొంతులు) పరమేశ్వరు డెవ్వడు

ర : మూల కారణం బెవ్వడు

పి : (అందరూ) మూల కారణం బెవ్వడు.

ర : అనాది మధ్యలయు డెవ్వడు

పి : అనాది మధ్యలయు డెవ్వడు

ర : సర్వము తానైయైన వాడెవ్వడు

పి : సర్వము తానైయైన వాడెవ్వడు

ర : వాని నాత్మ భవు.

పి : వాని నాత్మ భవు!

ర : ఈశ్వరునే శరణంబు వేడెదన్.

పి : ఈశ్వరునే శరణంబు వేడెదన్.

ఒక కుర్రాడు : రోజు యిలా ప్రార్థన చెయ్యాలాండీ ?

ర : అవును నాయనా! భగవంతుణ్ణి ప్రార్థించే శక్తి ఒక్క మనుషులకే వుంది. జంతువులు భగవంతుణ్ణి గురించి ఆలోచించలేవు, మాట్లాడలేవు. ఇంకెలా ప్రార్థిస్తాయి! ఇలాంటి శక్తి మనకిచ్చిన భగవంతుడి యడలమనకుండే భక్తిని చూపెట్టడానికి మనం ప్రార్థన చేసుకుంటాం.

2. వ. కు. : నేను క్రిషియన్లబ్బాయినండి. ఈ ప్రార్థన పాడ నండి.

3. వ. కు : నేను ముస్లిములబ్బాయినండి. ఈశ్వరుడు మా దేవుడు కాడు, నేనూ ప్రార్థన చెయ్యను.

ర : నాయన్లారా! మీ రిద్దరూ చాలా బుద్ధిమంతులు ప్రార్థన చేస్తున్నట్టు నటించకుండా ధైర్యంగా ప్రార్థిం చటం లేదని ఒప్పుకున్నారు. కాని ఒక్క విషయం... "ఈశ్వరునే శరణంబు వేడెదన్" అంటే యిక్కడ ఈశ్వరుడన్న పదానికి ప్రభువు అంటే భగవంతుడే అని అర్థం నాయనా. "ఈశ్వరునే శరణంబు వేడెదన్" అని అంటున్నప్పుడు ఎవరి యిష్టదైవాన్ని వాళ్ళు మనస్సులో తలుచుకోవచ్చు. అంతేకానిఅందరూప్రార్థన చేసుకుంటు న్నప్పుడునేను చెయ్యననడం దేవుణ్ణే ధిక్కరించడమన్న మాట. అంచేత అందరూ ప్రార్థన చెయ్యాలి.

పి : సరేసార్.

ర : వెరీగుడ్! అటెండెన్స్ రిజిష్టర్‌లో నెంబరు వన్ ఎవరు నాయనా!

ఒక కుర్రాడు : నేను సార్, రాధాకృష్ణమూర్తి.

ర : ఇలారా నాయనా, గుడ్‌బోయ్. ఏదీ అటెండెన్స్ తీసుకో. చూడండి. ఇలాగే రోజుకొకరు చొప్పున అటెండెన్స్ మీరే తీసుకోవాలి, రైట్... ఏదీ అటెం డెన్స్ చెప్పండి. మీ రెవరూ తప్పు పలకరు. నాకు మీ మీద నమ్మకం వుంది. అందులోనూ ఇప్పుడే కదా మీరందరూ దైవప్రార్థన చేశారు.

రా : టూ... త్రీ, ఫోర్. (అంటూ చదువుతుండగా ప్రెజంటు సార్ అని విద్యార్థులు జవాబు చెబుతుండగా—)

(ఫేడౌట్)

## మూడవ రంగం

[టీచర్ల వెయిటింగ్ రూంలో]

నీలకంఠం : అబ్బబ్బ! (బల్లమీద చప్పుడయ్యేలాగ పుస్తకాలు పడేస్తూ) వీళ్ళు పిల్లలా! పిశాచాలా! కుర్రకుంకలు కుర్రకుంక లంటారు. కాని వీళ్ళు యమకింకరులు. ప్రాణాలు తోడేస్తున్నారు. క్లాసు మొత్తానికి ఒక్కడి కంటె ఒక్కడికి పదమూడో ఎక్కం రాదుకదా! హోంవర్కు యిస్తే ముట్టుగోరు. క్లాసులో చూస్తే

వెర్రిమొహం వేసుకుని, గుడ్లు మిటకరించుకుని బ్లాక్ బోర్డ్ కేసి గుడ్లగూబల్లాగ చూస్తూ కూర్చుంటే లెఖ్క లొస్తాయా! మరి వీళ్ళకు చదువు చెప్పడం బ్రహ్మ తరమా!

ర : నీలకంఠం!

నీ : నమస్కారం మాస్టారూ!

ర : రామార్పణం. చూడు నీలకంఠం. ఏదో ఉద్రేకంలో వున్నట్టున్నావు... కాస్త మనస్సు స్తిమితపడిన తర్వాత అయిదు నిమిషాలు నీతో మాట్లాడాలి.

నీ : దేని విషయం మేస్టారూ!

ర : అబ్బే పిల్లల విషయమే.

నీ : వీళ్ళతో మీ రెలా నెగ్గుకొస్తున్నారో కాస్త కీలకం చెబుదురూ! వీళ్లకి లెఖ్కలూ రావు – నాకీ వుద్యోగం వుండదు.

ర : ఆవేశపడకు బాబూ.

నీ : అది కాదు మేస్టారూ! కూసే గాడిదొచ్చి మేసే గాడిదని చెరిచిందన్నట్టు, కాస్త పనికొచ్చే నలుగు రైదుగురు కుర్రాళ్లున్నారనుకుంటే, వాళ్ళని మిగతా వాళ్ళు పాడుచేస్తున్నారు.

ర : చాలా పెద్దపొరపాటు పడుతున్నావు నాయనా.

నీ : ఏమిటి చెప్పండి.

ర : క్లాసులో ఏ నలుగురైదుగురో పనికొచ్చే వాళ్ళున్నా రనుకోడం పొరపాటు. అందరూ పనికొచ్చేవాళ్ళే. పనికొచ్చే వాళ్ళలాగ చేయడమే మనవృత్తి. ఎవళ్ళెంత వాళ్ళవుతారో వాళ్ళ భవిష్యత్తును గురించి ఎవరు చెప్పగలరు. విసుక్కోవడం తప్పు. మనకి నేర్పుతో బాటు ఓర్పు కూడా వుండాలి.

నీ : ఇంకేం ఓర్పుండాలండీ! పాఠం వినరు. వినినా అర్థం చేసుకోడానికి ప్రయత్నించరు. ఇంక ఇంట్లో పుస్తకం ముట్టరు. ఛావమంటారా!

ర : ఒక విషయం చెబుతాను. విని ఆచరణలో పెడతావా?

నీ : తప్పకుండా.

ర : అయితే విను. ఉపాధ్యాయ వృత్తిలో వున్నన్నాళ్ళూ మనం మూడు విషయాలు జ్ఞాపకముంచుకోవాలి. ఒకటి... మనకి వచ్చిన విద్య పిల్లలకి చెబుతున్నామన్న విషయం మనం మరచిపోయి, పిల్లలకి రానిది మనం వాళ్ళకి బోధిస్తున్నామన్న భావాన్ని మనం మననం చేసుకోవాలి. అంటే చెప్పడం కంటె నేర్చుకోవడమే యెక్కువ కష్టమని గుర్తించాలి. రెండు ... ... పిల్లలకి చదువుమీద ఆసక్తి కలిగించకుండా చదువు చెప్పడం వ్యర్థం. అంచేత పిల్లల మనసుల్ని వుత్సాహమైన కబుర్లతో రంజింపజేయాలి ముందు. తర్వాత ఆ పసిహృదయాల్లో ఆశయాలు, అభిరుచులూ పెంపొందించి, తద్వారా వాళ్ళ దృష్టి చదువు మీదకి మళ్ళించాలి. మూడో విషయం... ఒకే క్లాసులో చదువుకుంటున్న పిల్లలకి తెలివితేటలు ఇంచుమించు ఒకే స్థాయిలో వుంటాయని గ్రహించి, సహనంతో అందరికీ అర్థమయ్యేలాగ చెప్పడం నేర్చుకోవాలి. అంతేకాని మనం చెప్పే పాఠాలు విని తెలివైన పిల్లలు బాగుపడతారు, మిగిలినవాళ్ళు విన్నా ప్రయోజనం లేదని నిర్లక్ష్యం చెయ్యడం మన అసమర్థతకి అజ్ఞానానికి తార్కాణం.

నీ : పిల్లలందరూ ఒక్కలాంటి వాళ్ళే అయితే మీ సలహా వర్తిస్తుంది.

ర : చూడు నాయనా, నాకు కళ్ళున్నంతకాలం, పిల్లల రూపురేఖల్నిబట్టి, వేషభాషల్నిబట్టి, నడవడికనుబట్టి ఒక్కొక్కళ్లను గురించి ఒక్కొక్కభిప్రాయ ముండేది. దాని కనుగుణంగానే వాళ్ళపట్ల నేనూ ప్రవర్తించే వాణ్ణి. కళ్ళుపోయిన తర్వాత నాకు అందరు పిల్లలూ ఒకలాగే కనబడుతున్నారు. వాళ్ళందరిలోనూ దైవ స్వరూపాల్ని చూడగలుగుతున్నాను.

నీ : మీరు చెప్పింది రైటే మేస్టారూ, కాని అల్లరిచేసే పిల్లలు అదుపులో కొస్తేగద మన పాఠాలు వాళ్ళు వినడం.

ర : అల్లరి పిల్లలంటూ ఎవరూలేరు. పిల్లలందరూ అల్లరి చేస్తారు. అది వాళ్లకి సహజం. కొందరెక్కువ చేస్తారు. కొందరు తక్కువ చేస్తారు. ఎక్కువ అల్లరి చేసేవాళ్ళని దార్లో పెట్టడమే మన వృత్తి ధర్మం. దానికొకటే మార్గం. వాళ్లతో సన్నిహితంగా వుంటూ, వాళ్లల్లో దైవభక్తిని పెంపొందించి, వాళ్లకి వుత్సాహం కలిగిస్తూ, వాళ్ళమీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అంతేకాని వాళ్లని మనం ద్వేషిస్తే వాళ్ళు మనల్ని ద్వేషిస్తారు.

నీ : ఇది సాధ్యమంటారా!

ర : దైవభక్తి, గురుభక్తి కలిగించితే తప్ప విద్యార్థుల హృదయాల్లో చదువుపట్ల శ్రద్ధాసక్తు లంకురించవు. ఇది భారతదేశంలో వేదకాలం నుంచి ఆచరణలోవున్న సంప్రదాయం. అందుకే మత సంస్థలు నిర్వహించే స్కూళ్ళల్లో పిల్లలకి మంచి చదువూ, సంస్కారం, క్రమశిక్షణ అబ్బుతాయి. అంచేత, చూడు నీలకంఠం. ముందు మనల్ని మన విధానాల్ని మనం సంస్కరించుకోవాలి. ఏమంటావ్!

సీ : ప్రయత్నిస్తాను మేష్టారూ.

— విరామం —

అదీ క్లాస్‌రూం. 'మేష్టారొస్తున్నారు' 'సైలెన్స్' 'ఉస్' అనే గొంతులు వినబడిన తర్వాత నిశ్శబ్దం. తర్వాత 'ఇదిగో మేష్టారూ ఇదిగో కుర్చీ' అనే ఓవిద్యార్థి గొంతు.

ర : ఆఁ మంచిది బాబూ, వెళ్ళి కూర్చో... ఊఁ ... ఏదీ ప్రార్థన మొదలెట్టండి ... ఎవ్వని చే జనించు ...

ఒక విద్యార్థి : ఇవ్వాళ కొత్త ప్రార్థన రాసుకున్నామండి. అది చదువుతాం.

ర : సరేనాయనా. ఏదీ చదవండి విందాం.

వి. వి : గురుర్ బ్రహ్మ

అందరూ : గురుర్ బ్రహ్మ

వి : గురుర్ విష్ణు

అం : గురుర్ విష్ణు

వి : గురుర్ దేవో

అం : గురుర్ దేవో

వి : మహేశ్వరా

అం : మహేశ్వరా

వి : గురుస్సాక్షాత్

అం : గురుస్సాక్షాత్

వి : పరబ్రహ్మ

అం : పరబ్రహ్మ

వి : తస్మైశ్రీ

అం : తస్మైశ్రీ

వి : గురవేనమః

అం : గురవేనమః

ర : (సంతోషంతో) నా బంగారు కొండల్లారా సంతోషం నాయనా కూర్చోండి.

ఒక విద్యార్థి : అటెండెన్స్ తీసుకోమంటారా మేష్టారూ !

ర : తీసుకుందురుగాని. ముందర నాకి విషయం చెప్పండి. రోజూ ఉదయం లేవగానే, రాత్రి పడుకోబోయే ఒప్పుడు దైవప్రార్థన చేసుకోమన్నాను. అందరూ చేసుకుంటున్నారా ?

అందరూ : చేసుకుంటున్నామండి.

ర : చేసుకోని వాళ్ళెవరేనా వున్నారా? (విద్యార్థుల నిశ్శబ్దం గమనించి) వెరిగుడ్. మరో విషయం. పరీక్షలు దగ్గర కొస్తున్నాయి. మన కోర్సు కూడా పూర్తయిపోయింది. మరి నేను చెప్పిన ప్రశ్నలకి సమాధానాలు రాసు గొచ్చారా ?

అందరూ : రాసు గొచ్చామండి.

ర : రాయని వాళ్లెవరేనా వున్నారా ! (పిల్లల నిశ్శబ్దం గమనించి) అందరూ రాసుగొచ్చా రన్నమాట. సంతోషం బాబూ ! అన్ని సబ్జక్టుల్లోనూ అలాగే శ్రద్ధగా చదువుకోవాలి. ఆల్‌రైట్ ... అటెండెన్స్ తీసుగో బాబూ ... తర్వాత పాఠం మొదలెడదాం.

విద్యార్థి : వన్ ... టూ ... త్రీ అంటూ అటెండెన్స్ తీసుకుంటూండగా ...

(ఫేడ్ అవుట్)

## ఐదవ రంగం

(రఘుపతి మేష్టార్ని ఒక విద్యార్థి రోడ్ మీద నడిపించుకుని తీసుగెడుతూ వుంటాడు)

వి : మేష్టారండీ.

ర : ఏం నాయనా.

వి : రోజూ ఇలాగే నేనే మిమ్మల్నింటికి తీసుగొచ్చి దిగబెడుతూ ఉంటానండి.

ర : రోజూ నువ్వెందుకు నాయినా : రోజు కొక్కళ్ళు తీసుకొస్తున్నారుగా.

వి : మా చిన్నాన్నగారు మంచి కళ్లడాక్టరండి. మీరు పరీక్ష చేయించు కుంటారా !

ర : కళ్ళు పూర్తిగా పోయాయి బాబూ ! లాభం లేదు.

వి : పాపం ! మరి మీా కెప్పుడూ యింతే నాండి ?

ర : నాకేంలోటు బాబూ ! ఇంతమంది కలవరేకుల్లాంటి కళ్ళున్న పిల్లలుండగా నాకు కళ్ళులేకపోతే యేం.

వి : ఒచ్చేశాం మేష్టారూ, ఇదిగో గేటు.

ర : మంచిదిబాబూ వెళ్ళిరా. జాగ్రత్త. తొందరపడకుండా చూసుకుంటూ వెళ్ళు.

వి : మేష్టారూ.

ర : ఏం నాయనా, ఏం కావాలి.

వి : (గద్గదంగా) మేస్టారండీ!

ర : (కంగారుగా) ఏంబాబూ! ఏం జరిగింది! నిన్నెవరేనా ఏమైనా అన్నారా! ఛ ఛ! ఏడుస్తున్నావా! ఇలా దగ్గరగారా. ఊ... ఇప్పుడు చెప్పు.

వి : (ఏడుపుతో మధ్యమధ్య ముక్కు ఎగబీలుస్తూ) మేస్టారండీ! మరండీ... నేను... మరి ... పొద్దున్న క్లాసులో అబద్ధం చెప్పేనండీ.

ర : ఏంచెప్పేవు ?

వి : నేను రోజూ యింట్లో ప్రార్థన చేసుగోటంలేదండి. హెూంవర్క్ కూడా చెయ్యలేదండి.

ర : చూశావా! ఒక్క అబద్ధం ఆడటంవల్ల నీ మనస్సెంత బాధపడుతోందో! అయిపోయిందేదో అయిపోయింది. మరి రేపట్నుంచయినా శ్రద్ధగా ప్రార్థన చేసుకుంటావుగా ?

వి : చేస్తానండి.

ర : హెూంవర్కంతా చేస్తావుగా ?

వి : చేస్తానండి.

ర : వెరీగుడ్.

వి : మేస్టారూ! నామీద కోపం వచ్చిందాండీ ?

ర : కోపం ఎందుకూ! ఛ. ఛ.

వి : దేముడికి కోపం వస్తుందాండీ.

ర : అబ్బే. నీతప్పు నీ అంతకి నువ్వే ఒప్పుకుని సరిదిద్దుకుంటున్నందుకు సంతోషించి దీవిస్తాడు ... సరేబాబూ వెళ్ళిరా...




వి : నమస్కారం మేస్టారూ...

ర : రామార్పణం. (క్షణం నిశ్శబ్దం తర్వాత) భగవాన్! ఈ పసివాళ్ల పసిడి హృదయాల్లో నాట్యం చేసే నీ స్వరూపాన్ని సందర్శించే భాగ్యాన్ని ప్రసాదిస్తున్నావా తండ్రీ!

(అంటూండగా ఫేడ్ అవుట్)

## ఆరవ రంగం

(స్కూల్లో హెడ్మాస్టారు గదిలో)

హె : రఘుపతి మేస్టారూ, మీ నిర్ణయాన్ని మార్చుకోడానికి వీల్లేదంటారా!

ర : నేను వెళ్లితీరాలి హెడ్మాస్టారూ!

హె : మీరలా అంటే, ఏం మాట్లాడ్డానికి మానోరు రావడం లేదు. మీరొచ్చిన ఈ సంవత్సరంలో మా ఈ స్కూలు స్వరూపమే మార్చేశారు. కూలి నేల పాలయ్యే పేరుప్రతిష్ఠల్ని తారాపథంలోకి ఎత్తి ఈ సంస్థ చరిత్రలో ఒక నూతనశకానికి ప్రారంభోత్సవం చేశారు. మీరు పిల్లలకి మాత్రమే గురువులుకారు. గురువుల మనుకునే మా అందరికీ మీరు గురువులు.

ర : మీ అభిమానం అలాంటిది. మీరంతా ఇచ్చిన సహకారం, చూపించిన ఔదార్యం, పిల్లల ప్రేమాదరణలే లేకపోతే నేను చేయగలిగిందేముంది ?

హె : ఇదిగో! మా సమితి అధ్యక్షులు పద్మనాభంగారు కూడా వొస్తున్నారు.

ప : నమస్కారం మేస్టారూ!

ర : రామార్పణం.

ప : ఏమిటి మీరిలా అకస్మాత్తుగా ప్రయాణం కట్టేరు. మిమ్మల్ని మేమెలా వెళ్ళనిస్తాం.

ర : నాకుమాత్రం వెళ్లడం యిష్టమంటారా! విధ్యుక్తధర్మం అలాంటిది.

ప : మేస్టారూ, మా స్కూల్లో ఓ నైతిక విప్లవం తీసుగొచ్చారు. మొదట్లో మీశక్తి సామర్థ్యాల్ని శంకించిన గుడ్డివాణ్ణి నేను. మన హెడ్మాస్టారే దారిచూపెట్టారు. ఒకనాడు మీరు మా స్కూల్లో పనిచెయ్యలేరేమోనన్న నేనే ఈనాడు మీరు లేకపోతే మాస్కూలే పనిచెయ్యలేదేమోనన్న భయంతో మీ నిర్ణయాన్ని ఉపసంహరించుకోమని ప్రార్థిస్తున్నాను.

ర : మీ అభిమానానికి కృతజ్ఞుణ్ణి. ఇలాంటిదే తిరపతిలో మరో స్కూల్లో వుద్యోగం వచ్చిందే. మరీమరీ రమ్మని ప్రాథేయపూర్వకంగా రాశారు. తప్పకుండా వచ్చి చేరతానని మాటిచ్చేను. అంచేత వెళ్లితీరాలి. అదే నా జీవిత పరమావధి.

ప : ఊఁ... మీ నిర్ణయానికి తిరుగులేదని తెలుసు. మీ రఘుపతి మేస్టారు అంతటు మీరిక్కడికి వచ్చేరు. మీ అంతటికి మీరే వెళ్లిపోతున్నారు. మీ ఋణం ఎలా తీర్చుకోగలమో అర్థం కావటం లేదు.

ర : ఈ పిల్లలే నా పాలిటి దైవస్వరూపాలు. వాళ్లకి సేవ చేసి నా జీవితాన్ని సార్థకం చేసుకోవడమే నాకు కర్తవ్యం, ధ్యేయం, ఆనందం. అంచేత ఇందులో మీరు ఋణపడిన దేమీ లేదు.

హె : మాతోపాటు పిల్లలూ, పిల్లలతోబాటు ఈ కుర్చీలు, బెంచీలు, గోడలు, తలుపులూ కూడా రేపట్నుంచి మీ కంఠస్వరం వినబడకపోతే బెంగెట్టుకుపోతాయి. రేపొద్దున్న మా రఘుపతి మేస్టారెందుకు వెళ్లిపోయారని పిల్లలు నిలదీసి అడిగితే ఏం సమాధానం చెప్పాలో తెలీడం లేదు.

ర : ఈ ఘటికి పాఠాలు పూర్తయిపోయాయి గనుక సెలవు పెట్టి తిరపతి వెళ్ళేవని చెప్పండి. తర్వాత మనస్కూలు వార్షికోత్సవానికి తప్పకుండా వచ్చి పిల్లల్నందర్నీ ఆశీర్వాదం చేస్తాను. ఆఁ ... చూడండి పద్మనాభం గారూ ... నాదో కోరిక వుంది.

హె : చెప్పండి. శిలాశాసనంలాగ శిరసావహిస్తాము.

ర : వైజ్ఞానికంగా మన దేశం ఎక్కువ పురోగమించక పోవచ్చు. పారిశ్రామిక విప్లవం మన దేశంలో రాక పోవచ్చు. కాని మానవత్వంలో దైవత్వం చూపగల ఆధ్యాత్మిక జ్ఞాన సంపద యావత్ప్రపంచంలోనూ ఒక్క భారత దేశంలోనే వుంది. భారత దేశం వేదాలుద్భవించిన పవిత్రమైన కర్మ భూమి. మహాయోగులూ, త్యాగులూ, మహాత్ములూ, అవతార పురుషులూ జన్మించిన ధర్మధాత్రి. ఇటువంటి పరమపావనమైన భారతావనిలో, సర్వమత సామరస్యం సాకుతో తమ తమ మతధర్మాలపట్ల అలక్ష్యం, నాగరికత పేరుతో నాస్తికత్వం అలవాటు చేసుకుంటున్నారు. దాని ఫలితమే ఈనాటి అసంతృప్తి, అవినీతి, అశాంతి. ఈ విష వాయువులు సోకకుండా ఈ పసిపిల్లల హృదయాల్లో దైవభక్తి అనే జ్యోతులు వెలిగించండి. అదే వాళ్లకి శ్రీరామరక్ష.

(రఘుపతి మేస్టారు ఈ సందేశం యిస్తుండగా మధ్యలో తెరవెనక నుంచి పిల్లల ప్రార్థనగీతం ప్రారంభం అయి ఆయన నిష్క్రమించిన తర్వాత కూడా వినబడుతూండగా—

— సమాప్తం —


మా ఖాతాదార్లు, శ్రేయోభిలాషులకు

**దీపావళి శుభాకాంక్షలతో**

**S. E. I.** ఎలక్ట్రిక్ మోటార్స్‌కు

మరియు

పంపులకు డీలర్సుగా నున్నామని తెలుపుటకు

సంతోషిస్తున్నాము

Phone : 7078

# R A V I Electrical Stores

**DEALERS IN : Electrical Motors, Electrical House Wiring Materials, Pipes and Pipe Fittings etc.**

**PRAKASAM ROAD :: GOVERNORPET :: VIJAYAWADA-2**

# రవి ఎలక్ట్రికల్ స్టోర్స్

ప్రకాశంరోడ్డు :: గవర్నరుపేట :: విజయవాడ-2